


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శుక్రవారం 6 జూన్ 2025 పేజీలు 8





## హరితాంధ్ర లక్ష్య సాధనలో...

# భాగస్వాములుకండి

- రాష్ట్రంలో 29 శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతం, జిల్లాలో 11 శాతం హరిత విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచుదాం
- రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు, జిల్లాలో 2 లక్షల 60 వేల మొక్కలను నాటి స్వర్ణాంధ్రను సాకారం చేద్దాం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 5, మేజర్ న్యూస్ :** మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం -2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మిగతా 2లో

విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి

# రూ.850 కోట్లు

## నీతి ఆయోగ్ ఆమోదం



- 4వ డివిజన్‌లో రూ.70 లక్షల వ్యయంతో పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్
- త్వరలో ఆటోనగర్‌కు నీళ్ళు అందిస్తామన్న ఎమ్మెల్యే గద్దె

**విజయవాడ బ్యూరో, జూన్ 5, మేజర్ న్యూస్ :** విజయవాడ రైల్వే స్టేషన్‌ను పిపిపి విధానంలో అభివృద్ధి చేసేందుకు రూ.850 కోట్లను మంజూరు చేయడానికి నీతిఆయోగ్ ఆమోదం తెలిపింది. మూడు సంవత్సరాల్లో రైల్వేస్టేషన్‌ను పూర్తి స్థాయిలో ఆధునీకరణ పద్ధతిలో అభివృద్ధి చేస్తామని, 2

మనకు ఆక్సిజన్ అందించే చెట్లను

# సంరక్షించుకోవాలి



- తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్
- నగరంలో 10,160 మొక్కలను నాటబోతున్నాం
- విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

7 లో



# మెగా డీఎస్సీకి పకడ్బందీ ఏర్పాట్లు

- వివిధ మార్గాల్లో ప్రత్యేక బస్సు సర్వీసులు
- పటిష్ట బందోబస్తు ప్రణాళిక అమలుకు చర్యలు
- సమన్వయ శాఖల అధికారులు సమిష్టి కృషితో పనిచేయండి
- ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో...

## ప్రకృతి పరిరక్షణ మనందరి

# సమిష్టి బాధ్యత

రాష్ట్ర గనులు భూగర్భ మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రకృతి పరిరక్షణ మన అందరి సమిష్టి బాధ్యత అని రాష్ట్ర గనులు భూగర్భ మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని రవీంద్ర పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మంగినపూడి బీచ్ వద్ద జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఇతర అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అమ్మ కోసం ఒక మొక్క నినాదంతో మంత్రి తన మాతృమూర్తి కొల్లు సౌభాగ్యవతి, జిల్లా కలెక్టర్ వారి తల్లి కేజీ మంజులా దేవి, జాయింట్ కలెక్టర్ వారి తల్లి వేదవతి శర్మ పేర్ల మీద వారు 7

## మెగా డీఎస్సీకి పకడ్బందీ ఏర్పాట్లు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, జూన్ 5, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా డీఎస్సీ - కంప్యూటర్ బేస్ట్ టెస్ట్ (సీబీటీ)ను ఈ నెల 6 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనుందని.. జిల్లాలో డీఎస్సీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణపై కలెక్టర్ లక్ష్మీశ గురువారం పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఏర్పాట్లపై సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. ఎన్‌టీఆర్ జిల్లాకు తెలంగాణలో ఒక కేంద్రంతో పాటు మొత్తం 11 కేంద్రాలను కేటాయించడం జరిగిందన్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు జరుగుతాయన్నారు. సెషన్ - 1కు 16,964 మంది, సెషన్ - 2కు 15,287 మంది అభ్యర్థులను కేటాయించినట్లు వివరించారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లను 10 మంది ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలవద్ద పటిష్టబందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాలవద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం వివిధ మార్గాల్లో ప్రత్యేకంగా బస్సులు నడపాలని ప్రజా రవాణా శాఖ అధికారులకు సూచించారు. హాల్‌టికెట్‌లో ఏవైనా తప్పులు ఉంటే ధ్రువీకరణ పత్రాల ఆధారంగా కేంద్రాల వద్ద సరిదిద్ది పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. అభ్యర్థులు సందేహాల నివృత్తికి, సహాయానికి కంట్రోల్ రూమ్ నంబర్ల (79814 56441, 94405 06411)లో సంప్రదించవచ్చున్నారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీసీపీ కేజీవీ సరిత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పరీక్ష కేంద్రాలు:** అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల (అనంతగిరి, కోదాడ మండలం, నల్గొండ జిల్లా), శ్రీ వాహిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (తిరువూరు), లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ (మైలవరం) తో పాటు విజయవాడలో అయాన్ డిజిటల్ జోన్ - కండ్రిక, పీఎస్‌సీఎంఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎస్‌వీటీ ఇన్ఫోటెక్-గవర్నర్‌పేట, లైఫ్ బ్రిడ్జ్ ఇన్ఫో టెక్నాలజీస్- గొల్లపూడి, ఎస్ఆర్‌కే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఎన్నారై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, శ్రీలక్ష్మి కంప్యూటర్స్-గొల్లపూడి, శ్రీ విజయదుర్గ ఐటీ ఇన్ఫో సొల్యూషన్స్ - కానూరు.

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ



**గన్నవరం, జూన్ 5, మేజర్ న్యూస్ :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఏవియేషన్ మేనేజర్ వీరేంద్ర ప్రసాద్ వారి సౌజన్యంతో గాంధీ బొమ్మ సెంటర్‌లో ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా 80 మొక్కలను ప్రజలకు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.ఆర్ కిషోర్ కి 15 మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణమూర్తి, కార్యదర్శి కర్రా వరప్రసాద్, సహాయ కార్యదర్శి వీసం ప్రసాదరావు ఈసీ మెంబరు వి.వి.కృష్ణ మోహన్, గౌరవ సలహాదారు ముక్కామల సుబ్బారావు, కోశాధికారి పొట్లూరు రామకృష్ణారావు, సభ్యులు వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తాం



**గన్నవరం, జూన్ 5, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకటరావుని మర్యాదాపూర్వకంగా కలిసిన సౌత్ ఆఫ్రికా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, పి.ఆర్ కే ఫౌండేషన్ చైర్మెన్ పారా రామకృష్ణ. స్థానిక శాసన సభ్యులు వారి కార్యాలయంలో వెంకటరావు ని కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. గన్నవరం నియోజవర్గం లో పెద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థిని, విద్యార్థుల కు సహాయ సహకారాల తో పాటు పలు సేవ కార్యక్రమాలు ప్రారంబించాడానికి తమ వంతు కృషి చేస్తామని పారా రామ కృష్ణ తెలియాజేశారు.

# హరితాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములుకండి

(మొదటిపేజీ తరువాయి)



విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి వద్ద నగరవనం వద్ద రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం... అనే వినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతౌల్యత పాటు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొక్కలు నాటడం మాని చెట్లను నరికివేసేవారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ విలువను ప్రతి ఒక్కరు గుర్తించారని అన్నారు. ఒక చెట్టు తన జీవిత కాలంలో 50 నుండి వంద సంవత్సరాల కాలంలో రూ. 10 లక్షలు విలువైన ఆక్సిజన్ ప్రకృతికి అందిస్తుందన్నారు. వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ శాతాన్ని ఉష్ణోగ్రతను తగ్గిస్తాయన్నారు. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి వరదలు తుఫానులతో అపార నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెట్టును అమ్మతో పోలుస్తూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు నాటండి) అని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను మన పిల్లలకు నేర్పి వారిలో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 29 శాతం గ్రీనరీని స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి 50 శాతం పెంచేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. మొక్కలు నాటుదాం వాటిని సంరక్షిద్దాం అనే వినాదంతో హరిత విస్తీర్ణాన్ని పెంచి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవుదామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

**వసంత గ్రీన్ ప్రాజెక్టును అమలుచేస్తున్నా: ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**

స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేడు పర్యావరణ సమతౌల్యత దెబ్బ తినడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. బుడమేరుకు ఆకస్మిక వరదలు సంభవించి నష్టాన్ని కలిగించా యని ఉదహరించారు. పకృతిని దూరం చేయకుండా దగ్గరకు తీసుకుందాం అన్నారు. చెట్లను పెంచడం సామాజిక స్పృహగా భావించి ప్రకృతిని కాపాడుకుందాం అన్నారు. తాను ప్రకృతి ప్రేమికుడునని వసంత గ్రీన్ ప్రాజెక్ట్ పేరుతో పెద్దఎత్తున మొక్కలనునాటి సంరక్షిస్తున్నానని శాసనసభ్యులు అన్నారు.

**హరిత విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మానసిక వికాసానికి యోగాంధ్ర దోహదపడుతున్నట్లే పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలను నాటి పచ్చదనం పెంచుదామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 11 శాతం ఉన్న గ్రీనరీని 33 శాతం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు, రహదారులకు ఇరుపక్కల, గ్రామపంచాయతీలు, అంగన్వాడీలు, దేవాలయాల ఆవరణలో అటవీ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల సమన్వయంతో ఈ ఏడాది 2 లక్షల 60 వేల మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్డిఓ కావూరి చైతన్య, జిల్లా అటవీ శాఖ అధికారి జి. సతీష్, డిపిఓ పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, జిల్లా అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.శ్రీనివాసుల రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పి.రాజు తదితరులు ఉన్నారు.


# మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం : ఎంపీపీ వేమూరి




**ఘంటసాల, మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి సుబ్బారావు ఆధ్వర్యంలో, ఎంపీపీ వేమూరి రజిని కుమారి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయా ఆవరణలో ఎంపీపీ రజిని కుమారి మొక్కలు నాటారు. ఎంపీపీ రజిని కుమారి మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు మొక్కలే జీవనాధారమనీ, మొక్కలేనిది మానవ మనుగడ అసాధ్యమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆమె పిలుపునిచ్చారు. యువ నాయకులు వేమూరు ప్రవీణ్, పరిపాలన అధికారి శ్రీనివాస్ చంద్, ఈవోపీఆర్డి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు ఎన్ ఆర్ ఈ జి ఎస్ కంప్యూటర్ ఆపరేటర్ పి బాలసుబ్రమణ్యేశ్వర రావు వెలుగు సిసి లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.850 కోట్లు...

(మొదటిపేజీ తరువాయి)



వచ్చే నెలలోనే రైల్వే స్టేషన్ అభివృద్ధికి టెండర్లు పిలుస్తారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలోని సుమారు రూ.70 లక్షల అంచానా వ్యయంతో చేపట్టిన వివిధ రోడ్ల నిర్మాణ పనులను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని కాలనీలను అభివృద్ధి చేయడం చాలా ఆనందంగా వుందన్నారు.అలాగే విజయవాడ రైల్వే స్టేషన్‌లో జరగబోయే ఆధునీకరణ పనులు గురించి వివరించారు. నీతిఆయోగ్ నుంచి నిధులు రాబట్టేందుకు విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ ప్రతినిత్యం ప్రజల చెంతనే వుంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయటంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌ను తాను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతున్నానని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మట్లాడుతూ విజయవాడ అంటే రాష్ట్ర రాజధాని నగరం అని అన్నారు. రైల్వేస్టేషన్ నిర్మాణానికి రూ.850 కోట్లు మంజూరు చేయించడం అంటే ఎంపీ కేశినేని శివనాథ్‌ను అభినందించాల్సిన విషయన్నారు. ఆటోనగర్‌కు నీళ్ళు ఇచ్చేందుకు కూడా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని త్వరలోనే ఆటోనగర్ వాసులు శుభవార్తను వింటారని చెప్పారు. మంచినీటి ధార మాదిరిగా విజయవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిధులను విడుదల చేస్తున్నారని చెప్పారు. విజయవాడ నగర అభివృద్ధికి డీపీఆర్ రూపోందించి ఇస్తే ఎన్ని వేల కోట్ల రూపాయలు అయినా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాయంలో విజయవాడ నగరంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి తమకు సమయం లేనంత సంఖ్యలో కూటమి ప్రభుత్వ హాయంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో విజయవాడ నగర అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని చెప్పారు. విజయవాడ నగర అభివృద్ధికి రూ.150 కోట్లు మంజూరు చేస్తున్నానని అసెంబ్లీలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటన చేశారే కాని ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే అధిక సంఖ్యలో నిధులు మంజూరు చేశారని, మరిన్ని నిధులను మంజూరు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు. విజయవాడ నగరంలో అన్ని సమస్యలను పరిష్కరించి, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి విజయవాడ నగరం రుణాన్ని తాము తీర్చుకుంటామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు,, కార్పొరేటర్ మమ్మనేని ప్రసాద్,4వ డివిజన్ ప్రెసిడెంట్ గొల్లపూడి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు యేర్నేని వేదవ్యాస్, కోడూరు ఆంజనేయవాసు, చినుముల సురేష్, వెంకటేశ్వరరావు, బొప్పన రామమోహన్‌రావు, సజ్జ బాబూరావు, మండవ వెంకటేశ్వరరావు, అనంత పద్మనాభమూర్తి, కార్పొరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈఈఎస్ఎల్ ఆధ్వర్యంలో ఇండక్షన్ కుక్‌టాప్‌లు & వంట పాత్రల సెట్ల పంపిణీ





**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఉమ్మడి భాగస్వామ్య సంస్థ అయిన ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నేషనల్ ఎఫిషియెంట్ కుకింగ్ ప్రోగ్రామ్ (ఎన్ ఈ సి పి) మొదటి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు 11,400 ఇండక్షన్ కుక్‌టాప్‌లు, స్టెయిన్‌లెస్-స్టీల్ పాత్రల సెట్‌లను పంపిణీ చేయడం ప్రారంభించింది. రాష్ట్రంలోని 55,607 అంగన్‌వాడీ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ పంపిణీ కార్యక్రమం ప్రారంభమైనది. ఈ పంపిణీ కార్యక్రమం రాష్ట్రంలోని 26 జిల్లాలను కవర్ చేస్తూ ప్రారంభించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ భాగస్వామ్యంతో అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి, విజయవాడ నియోజక వర్గ పార్లమెంటు సభ్యులు (ఎంపి) కేశినేని చిన్ని, విజయవాడ తూర్పు శాసనసభ సభ్యులు గద్దె రామ మోహన్ రావు, మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. సూర్య కుమారి, ఈఈఎస్ఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ), విశాల్ కపూర్, ఈఈఎస్ఎల్ & ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఇతర సీనియర్ ప్రముఖులు హాజరయ్యారు. ఈ వేడుకలో, భాగంగా పాత్రల సెట్లతో కూడిన 05 ఇండక్షన్ కుక్‌టాప్‌లను అంగన్‌వాడీ కేంద్రాలకు లాంఛనంగా పంపిణీ చేశారు. విద్యుత్ మంత్రిత్వ శాఖ 'గో ఎలక్ట్రిక్' ప్రచారం కింద నవంబర్ 2, 2023న జాతీయ స్థాయిలో ప్రారంభించబడిన నేషనల్ ఎఫిషియెంట్ కుకింగ్ ప్రోగ్రామ్ (ఎన్ఈసిపి), బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఈఈ) మార్గదర్శకత్వంతో భారతదేశం అంతటా విద్యుత్ ఆదా చేసే విద్యుత్ వంట ఉపకరణాలను విస్తృతంగా స్వీకరించడాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి



**తోట్లవల్లూరు జూన్ 5 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వైద్య, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల కేంద్రమైన తోట్లవల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనకు అనుబంధంగా వైద్య పరీక్షల నిమిత్తం నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 50 లక్షల వ్యయంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శంకుస్థాపన చేసి పూర్తి చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిధులను కేటాయించి ఆరోగ్య పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. పేదలకు ఉచిత వైద్యంతో పాటు విద్యను కూడా అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పామర్రు నియోజకవర్గ పరిధిలో మొవ్వ, తోట్లవల్లూరు మండలాలలో ఈ విధంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలు దూర ప్రాంతాల్లోని ప్రైవేటు పరీక్షా కేంద్రాలకు వెళ్లకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

దూర ప్రాంతాలకు వెళ్లి అనవసరంగా డబ్బులు పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన రోగులను అక్కడ అందుతున్న సేవల గురించి ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి వారి అవసరాలు, అక్కడ ఉన్న వసతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ ప్రసన్నకుమారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## సేవా దృక్పథంతో పని చేయండి

**మొవ్వ(జూన్ 5) మేజర్ న్యూస్ :** సేవా దృక్పథంతో పనిచేసి మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని స్థానిక శాసనసభ్యులు వర్ల. కుమార్ రాజా నూతనంగా గురువారం ప్రమాణ ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గానికి పిలుపునిచ్చారు. కూచిపూడిలో గల మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయంలో పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన పాలకవర్గం సేవా దృక్పథం, అంకితభావంతో పనిచేసి మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ కి పూర్వ వైభవం తీసుకురావాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించి వారి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే కుమార్ రాజా పాలకవర్గానికి సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా దోనేపూడి శివరామయ్యతో పాటు పలువురు పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు.

# శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డా. బి.కరుణ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ ఈ మహత్తర కార్యంలో భాగస్వామ్యం కావాలని, పర్యావరణం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం, పర్యావరణ పరిరక్షణ చర్యలను ప్రోత్సహించడం దీని ప్రధాన ఉద్దేశ్యం అని తెలియచేసారు ఈ సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన ఆవశ్యకతను తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ ఈ మహత్తర కార్యంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం" అనే థీమ్‌తో జరుపుకుంటున్నాము. మన దైనందిన జీవితంలో ప్లాస్టిక్ విపరీతంగా పెరిగిపోవడం వల్ల పర్యావరణానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. భూమి, నీరు, గాలిని కలుషితం చేస్తూ, వన్యప్రాణులకు హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు ఒక పెద్ద సవాలుగా మారాయి. మన భూమిని ప్లాస్టిక్ కాలుష్యం నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్లాస్టిక్ రహిత భవిష్యత్తు కోసం కలిసికట్టుగా కృషి చేస్తామని




ప్రతిజ్ఞ చేద్దాం అని తెలియచేసారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా, గుడ్లవల్లేరు లోని ఇంజనీరింగ్ కాలేజీ నుండి మెయిన్ రోడ్ వరకు ఒక బృహత్తర అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో విద్యార్థులు, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మానవ హారం తో ముగించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ అడ్మినిస్ట్రేషన్ డా.పి. కోదండ రామ రావు, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డా. ఏ. హెచ్. ఎల్. స్వరూప్, బి.స్ & హెచ్ హెడ్ డా.సురేష్, గ్రీన్ క్లబ్ కోఆర్డినేటర్ పల్లవి, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాపై అద్భుతమైన ధరను ప్రకటించిన సామ్‌సంగ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ ప్రతిష్టాత్మక గెలాక్సీ ఎస్25 అల్ట్రాపై అద్భుతమైన పరిమితకాల ఆఫర్‌ను ప్రకటించింది. మొదట్లో రూ. 129999 ప్రారంభ ధరతో లభించిన గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా ఇప్పుడు కేవలం రూ. 117999 వద్ద అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ ఎస్ 25 అల్ట్రాపై ప్రత్యేక ధర వద్ద రూ. 12000 తక్షణ క్యాష్‌బ్యాక్ కూడా కలిసి ఉంటుంది. వినియోగదారులకు ఈ ఆఫర్, మరింత ఆకర్షణీయంగా మలుస్తూ, గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా 24 నెలల నో-కాస్ట్ ఈఎంఐతో కూడా అందుబాటులో ఉంది. మెరుగైన లభ్యత కోరుకునే వినియోగదారులు నెలకు రూ. 3278 నుండి ప్రారంభమయ్యే నోకాస్ట్ ఈఎంఐని సద్వినియోగం చేసుకోవచ్చు.

## నూతన వస్త్ర వేడుకలలో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కైలే



**పమిడిముక్కల జూన్ 5 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముళ్ళపూడి గ్రామంలో గురువారం జరిగిన పక్కాల వారి నూతన వస్త్రధారణ వేడుకలలో పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ చిరంజీవులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు గ్రామ సర్పంచ్ పక్కాల అంజిబాబు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మాజీ ఎంపీపీ శౌరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు గుర్విందపల్లి వంశీ, సీనియర్ వైసీపీ నాయకులు తిరుమలశెట్టి బోస్ బాబు, ఏనుగ వెంకటేశ్వరరావు, తిరుమలశెట్టి రాజయ్య, బొల్లా సాంబశివరావు, రంగారావు, తెల్లాకుల ఆంజనేయులు, గంధం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తోట్లవల్లూరు హైస్కూల్లో మొక్కలు నాటిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు జూన్ 5 మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవం నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తోట్లవల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు శ్రీకారం చుట్టాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పచ్చదనం పెంచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకయ్య నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**పామర్రు జూన్ 5 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పామర్రు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుడు పామర్తి వెంకయ్య నాయుడు ఇటీవల మరణించగా ఆ కుటుంబ సభ్యులను స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. గురువారం ఆయన వెంకయ్య నాయుడు గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ సందర్భంగా పార్టీ కోసం వెంకయ్య నాయుడు చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక మోతాదులో రసాయనిక మందుల వాడకం తగ్గించండి



**పమిడిముక్కల జూన్ 5 మేజర్ న్యూస్ :** అధిక మోతాదులో రసాయనిక మందులను వినియోగించడం తగ్గించాలని రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త, వికసిత కృషి సంకల్ప అభియాన్ జిల్లా నోడల్ అధికారిణి డాక్టర్ డి.సుధారాణి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద గురువారం ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ, అనుబంధ రంగాల సమన్వయంతో వికసిత కృషి సంకల్ప అభియాన్ అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అధిక మోతాదులో రసాయన మందులు వినియోగించడం ద్వారా నేల కలుషితం అవుతుందని, భూసారాన్ని కాపాడుకోవాలని, అవశేష రహిత పంట ఉత్పత్తులను పొందాలని సూచించారు. వరిలో ప్రధానంగా ఆశించే కాండం తొలుచు పురుగు, ఆకు ముడత పురుగు, పొడ తెగులు తదితర యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాల గురించి మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి రైతులకు తెలిపారు. ఖరీఫ్ సాగుకు ముందస్తుగా చేపట్టాల్సిన చర్యల పైన, నూతన వంగడాలు, ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, సస్యరక్షణ చర్యలపై రైతులతో ఈ సందర్భంగా చర్చా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వ్యవసాయంలో యాంత్రీకరణలో భాగంగా డ్రోన్ ఆవశ్యకతను తెలుపుతూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గూడూరు శివరామకృష్ణ ప్రసాద్, భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన శాస్త్రవేత్త డా. అనిత, శాస్త్రవేత్తలు రేవతి, పద్మావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రైతు సేవా కేంద్రం ప్రాంగణంలో అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ సుధారాణి ఈ సందర్భంగా అధికారులతో కలిసి మొక్కలు నాటారు.




## ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రకృతి పరిరక్షణ మనందరి బాధ్యత అని లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీ ఎస్ జి ఎన్ లక్ష్మి అన్నారు,ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి చెట్టు, నీటి బొట్టు, గాలి విలువను గుర్తించాల్సిన అవసరం ఉంది. మన భవిష్యత్తు తరాల కోసం శుభ్రమైన, హరితమయమైన ప్రపంచాన్ని సృష్టించేందుకు అందరం కలసి అడుగేద్దాం అని పిలుపునిచ్చారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుందర లక్ష్మి, పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన 'సహాయ ఫౌండేషన్'



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక ఈడేపల్లి గ్రంధాలయంలో సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. 2029 నాటికి నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు సహాయ ఫౌండేషన్ అంకితభావంతో కృషి చేస్తుందని సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా అన్నారు. డాక్టర్ రాళ్ళపల్లి లక్ష్మణస్వామి వితరణతో మొక్కలు అందించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కోన వెంకటేశ్వరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో మొక్కలు నాటిన జేసీ గీతాంజలి శర్మ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కాంపౌండ్‌లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పర్యవరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకే ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జాయింట్ కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జే.జ్యోతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు

## ప్రముఖ న్యాయవాది శివరాం హఠాన్మరణం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రముఖ సీనియర్ న్యాయవాది, సంఘ సేవకుడు స్వర్గీయ వింజమూరి శివరాం మరణం తీరని లోటని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, దివి పోతురాజు అన్నారు. వింజమూరి శివరాం(69 ) మృతి బాధాకరమైనదని పలువురు పుర ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. గురువారం స్వర్గీయ వింజమూరి శివరాం మృతదేహానికి నివాళులర్పించి, వింజమూరి శివరాం సేవలను స్మరించుకున్నారు.వింజమూరి మరణం తీరని లోటని, బ్రాహ్మణ సేవా సంఘం, త్రిపుర సుందరి ఫౌండేషన్ సంతాపం తెలిపింది. శిశువిద్య మందిరం సెక్రటరీగా వింజమూరి ఎనలేని సేవలందించారన్నారు. వింజమూరి శివరాం భార్య, వింజమూరి లలిత కుమారి, కుమార్తె, వింజమూరి రోచిష్ణ రత్నకు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, సుధాకర్, సీనియర్ న్యాయవాదులు, కె. హేమంత్ కుమార్, రఫీ, సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు, డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య, కొమరగిరి చంద్రశేఖర్, బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, మోపర్తి సుబ్రమణ్యం, పి. వి. ఫణి కుమార్, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, శివరాం కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటిన సర్పంచ్

**కంచికచర్ల జూన్ 5 మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా కంచికచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ వేల్పులు సునీత, పంచాయతీ కార్యదర్శి వి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రతిభా అవార్డులకు ఎంపికైన చల్లపల్లి విజయక్రాంతి విద్యార్థులు

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారు. చల్లపల్లిలోని విజయక్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సిఈసి పరీక్ష రాసి ఉత్తమ ఫలితాలు సాధించిన మట్టా శ్రీవల్లీ, పొట్లూరి త్రివేణి, కాగిత భార్గవిలు ఉత్తమ ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం కరస్పాండెంట్ దుట్టా శివరామ ప్రసాద్ ప్రతిభా అవార్డులకు ఎంపికైన విద్యార్థులను సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు వారు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మా కళాశాల విద్యార్థులను ప్రతిభా అవార్డులకు ఎంపిక చేయటం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ నెల 9వ తేదీన మచిలీపట్నంలో జరిగే జిల్లా స్థాయి కార్యక్రమంలో విద్యార్థులు అవార్డులు అందుకుంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థినులకు మదర్ థెరీసా, స్వామి వివేకానంద చిత్రపటాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## పీడ విరగడై.... సుపరిపాలన మొదలై... ఏడాది

### పామర్రు సెంటర్లో టపాసులతో పండుగ చేసుకున్న కూటమి నాయకులు, కార్యకర్తలు



**పామర్రు జూన్ 5 మేజర్ న్యూస్:** జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో పామర్రు సెంటర్లో నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని దీపావళి పండుగల బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ ఈ వేడుకలు నిర్వహించినట్లు తాడిశెట్టి నరేష్ తెలిపారు. దుష్టపాలన అంతమై, కూటమి ప్రభుత్వం ఏర్పడి, సుపరిపాలన మొదలై సంవత్సర కాలం అయిందని పేర్కొంటూ వీరమహిళలు, జనసైనికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తో దీపావళి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పామర్రు టౌన్ నాలుగు రోడ్ల కూడలి ఆవరణలో పండుగ వాతావరణం ఏర్పడింది. బాణసంచా పేల్చి సంబరాలు చేశారు. వైసీపీ పాలన లో ప్రజలు నానా కష్టాలు అనుభవించారని, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుదాం





**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేసిన పంచాయతీ, సచివాలయాల సిబ్బంది**

**గుడ్లవల్లేరు, వడ్లమన్నాడు పంచాయతీల్లో మొక్కలు నాటిన ఏఓ ఇమ్రాన్**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** "ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా గురువారం గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. పంచాయతీ ఆవరణలో పంచాయతీ, సచివాలయాల సిబ్బంది, ఎన్ఆర్జీఎస్ ఏపిఓ నత్తా స్ఫూర్తి, హౌసింగ్ ఏఇ సురేంద్ర లతజ కలసి అతిథిగా గుడ్లవల్లేరు మండల పరిషత్ ఏఓ ఎండి ఇమ్రాన్ మొక్కలు నాటడం జరిగింది. అలాగే వడ్లమన్నాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సర్పంచ్ కటికల జ్యోతిలత, ఉప సర్పంచ్ గరికపాటి రాంబాబు, కార్యదర్శి వెంకటరమణ, సిబ్బందితో కలసి ఏఓ ఇమ్రాన్ మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజలు, సంస్థలు కలసి సమిష్టిగా పని చేసినప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించంకోగలమన్నారు. అలాగే ఈ విశ్వంలోనే మనం జీవించేందుకు వీలైన ఒకే ఒక్కటి భూమి. దానికి విలువ కట్టలేం. అమూల్యమైనది. దాన్ని కాపాడుకుందాం. చేతనైనంతగా ప్రయత్నిద్దాం. భూమి మన ఇల్లు. దీన్ని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచుదాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేస్తామని ప్రతిజ్ఞ చేసి ఈ ప్రకృతిని కాపాడదామన్నారు. కార్యక్రమంలో విఆర్వో శాయన ప్రకాష్, గుడ్లవల్లేరు పంచాయతీ సిబ్బంది దుర్గారావు, శ్రీనివాసరావు, నాగరాజు, సచివాలయ సిబ్బంది సుస్మిత, మౌనిక తదితరులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొని పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ కాలుష్యం అంతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసారు.

# వాల్టాచట్టం అమలుతోనే పర్యావరణ పరిరక్షణ దినోత్సవ లక్ష్యం నెరవేరుతుంది




## ఎమ్మెల్యే మండలి

## పర్యాటక ప్రాంతంగా పులిగడ్డ ఆక్విడెక్ట్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ఖచ్చితమైన వాల్టా చట్టం అమలు తోనే సాధ్యపడుతుందని అప్పుడే పర్యావరణ పరిరక్షణ దినోత్సవం లక్ష్యం నెరవేరుతుందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం పులిగడ్డ అక్విడెక్ట్ సమీపంలో "ఐ లవ్ దివిసీమ" నూతన బోర్డులను, ఉద్యానవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిగడ్డ ఆక్విడెక్టును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.బ్రిటిష్ వారి కాలం నుంచి ఒకవైపు కృష్ణానది, మరోవైపు దివిసీమకు సాగునీరు అందించే ఆక్విడెక్టులతో ప్రకృతి రమణీయతకు నిలయంగా ఈ ప్రాంతం ఉండేదన్నారు. రూ.కోటీ పది లక్షలతో పులిగడ్డ ఆక్విడెక్ట్ సమగ్ర అభివృద్ధి, మరోవైపు వార్పు వద్ద జాతీయ రహదారిపై, కృష్ణా డబుల్ లైన్ కరకట్టపై వెళ్లే ప్రయాణికులకు, పర్యాటకులకు ఆహ్లాదభరిత వాతావరణం కనిపించేలా ఐ లవ్ దివిసీమ బోర్డులు, ఉద్యానవనం ఏర్పాటు చేసి మొక్కలు నాటినట్లు తెలిపారు. మండలి యుగంధర్ ఆర్థిక సహకారం రూ.40వేలతో ఈ ఉద్యానవనంలో అశోక, బ్లాక్ పాండా, రెడ్ మిర్చి, స్టెప్డ్ ట్రీ, ఫోస్టయిన్ మొక్కలు నాటడం జరిగిందని,ఈ ఉద్యానవనంలో త్వరలో పూలమొక్కలు కూడా నాటించి, ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ పరిధిలో పచ్చదనం పెంచేందుకు దాతల సహకారంతో మరిన్ని మొక్కలు నాటుతామన్నారు. తద్వారా ఆక్విడెక్ట్ ప్రాంతం సర్వాంగ సుందరంగా పర్యాటకులను సేద తీర్చేలా రూపుదిద్దుతామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఉపాధి పథకం ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటుతోం దన్నారు. అయితే నాటిన ప్రతి మొక్కను సంరక్షించవలసిన బాధ్యత అధికారు లు నిర్వర్తించాలని సూచించారు. అనేకమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం పచ్చదనాన్ని మట్టుబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం ఎక్కడైనా ఒక చెట్టు కొట్టాలన్నా అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అధికార యంత్రాంగం నిద్ర మత్తు వదిలితేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. వాల్టా చట్టాలు కచ్చితంగా అమలు చేసినప్పుడే పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నిర్వహించిన తాలూకు ఫలితాలు భావితరా లకు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో యువ నేత మండలి వెంకట్రామ్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, ఇరిగేహషన్ శాఖ డీఈఈ ఎస్.అరుంధతి, ఏఈఈలు పొన్నూరు రవితేజ, దోవారి విజయ్ కుమార్, తానేటి ప్రసాద్, కూటమి నాయకులు బండే రాఘవ, మండలి శేషు, మండలి శివప్రసాద్, మండలి సుధీర్, చెన్ను గాంధీ, నాగిడి రాంబాబు, మండలి రామకోటి, ఇరిగేషన్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవనిగడ్డలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను అవనిగడ్డలో గురువారం ఘనంగా జరుపుకున్నారు.జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క-2 కార్యక్రమ పురస్కరించుకొని పంచాయతీ పరిధిలోని సీతాయిలంకలో ఉన్న ప్రభుత్వ సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహం-1 ఆవరణలో మొక్కలు నాటారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాల ప్రాంగణాల్లో మొత్తం 694 నీడనిచ్చే, మొక్కలు, పండ్ల మొక్కలు నాటినట్లు ఎంపీడీఓ మరియాదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే తనయుడు యువ నాయకుడు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాలని, ప్రతి మొక్క పెరిగినపుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీ దేవి, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మహమ్మద్ పర్వీన్ సుల్తానా కో-ఆప్షన్



సభ్యులు షేక్ నజీర్ బాషా, కూటమి నాయకులు బండే రాఘవ, కర్రా సుధాకర్, షేక్ బాబావలి, బొప్పన పృథ్వీరాజ్, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, ఉపాధి పథకం ఏపీఓ కే.రవికుమార్, వార్డెన్ ఆర్.ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల మంచి కోసం అందరం కలిసి పనిచేద్దాం

**గుడివాడ ఎమ్మెల్యే వెనీకండ్ల రాము**

**కాలువల అభివృద్ధి పనులపై ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే**

**డ్రైనేజీల్లో సమస్యలు పరిష్కారానికి రూ.2.05కోట్ల ఓ&ఎన్ఎమ్ విధులు మంజూరు**

**సీజన్ ప్రారంభమయ్యే నాటికి కాలువల్లో సమస్యల పరిష్కారానికి కృషి**

**కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల పనులు ఆలస్యమయితే వారిని బ్లాక్ లిస్ట్ లో పెడతా**



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని రైతాంగానికి మంచి చేసేందుకు అధికారులు, నీటి సంఘాలు అందరం కలిసి పని చేద్దామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ప్రజా వేదిక కార్యాలయంలో ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులతో ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు నియోజకవర్గ వ్యాప్తంగా కాలువల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన ఎమ్మెల్యే రాము.. అధికారుల వివరణతో సంతృప్తి వ్యక్తం చేశారు.ఒకటి రెండు చోట్ల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యాన్ని గుర్తించిన ఎమ్మెల్యే రాము మందకోడిగా పనులు చేస్తే ఊరుకోనని.... కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు ఆలస్యం అయితే వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు కూడా వెనకాడనని అధి కారులతో ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ సందర్భంగా డిసి చైర్మన్లు తీసు కొచ్చిన కొన్ని సమస్యలను ఎమ్మెల్యే రాము అధికారుల వద్ద ప్రస్తావించారు. నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీజన్ ప్రారంభానికి ముందే కాలువలు, డ్రైన్లలో సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు.ఇప్పటికే అనేక చోట్ల లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయన్నారు. డ్రైనేజీ కాలవల్లో తూడు, గుర్రపు డెక్క తొలగింపు పనులు చేయడానికి ఆపరేషన్ అండ్ మెయింటైన్స్ నిధులు రూ. 2.05కోట్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు, నీటి సంఘాలు కలిసి పనిచేయడం వల్ల చక్కటి పురోగతి సాధిస్తున్నామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. వర్షాలు కురిసేలోపు ఇరిగేషన్ డ్రైనేజీ కాలువలో సమస్యలను పరిష్కరించేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో డి.సి చైర్మన్లు యార్లగడ్డ రవి, బొమ్మనబోయిన ఏసుబాబు, ఆంజనేయులు,ఇరిగేషన్ డి.ఈ భరత్,డ్రైనేజీ డి.ఈ గణపతి,ఏఈలు పలువురు నీటి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అశ్వరావు పాలెం సర్పంచ్ లంకమ్మ ప్రసాద్ కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవము, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మం డల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్వచ్ఛమైన ప్రాణవాయువు కావాలంటే ఈ రోజే మొక్కలు నాటాలని గ్రామ స్తులకు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, పంచాయతి సెక్రటరీ జాహ్నవి, తుంగల వెంకటేశ్వర రావు, పనికి ఆహార పథకం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బండిపాలెంలో ఘనంగా పర్యావరణ దినోత్సవం



**జగ్గయ్యపేట జూన్ 5 మేజర్ న్యూస్:** పర్యావరణ దినోత్సవ సందర్భంగా బండిపాలెం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం గ్రామ పంచాయతీ సెక్రెటరీ బాణావత్ జగ్గయ్య ఆధ్వర్యంలో గురువారం జరిగింది., ఫారం ఫండ్ దగ్గర మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ సచివాలయం సిబ్బంది, అంగనవాడి,ఆశ వర్కర్లు, వీఆర్వో వీఆర్ఏలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఏఎన్ఎంలు ఉపాధి హామీపథకం ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు అందరూ పాల్గొనడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి సమిష్టి బాధ్యత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ మన అందరి సమిష్టి బాధ్యత అని, ప్లాస్టిక్ ని వాడడం నిషేధించి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ పట్ల అవగా హన కలిగి ఉండాలని ఇంటింటికి ఒక మొక్క నాటాలని కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. బందరు మండలం కానూరు పంచాయతీ లోని పెదకానూరు పాటిమీద స్కూల్ లో గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో అం తర్జాతీయ పర్యావరణ దినోత్సవం గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. గోపు మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించే దిశగా అందరూ అడుగులు వేసి విస్తారంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాల న్నారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలన్నారు. భూమిని కాపాడుకుంటూ, పచ్చదనానికి, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ మన భవిష్యత్తును మనమే రక్షించుకుందామని అన్నారు. మన పుట్టినరోజుకు ఒక కేక్ ను కట్ చేస్తాం, దానికి బదులుగా ఒక మొక్కను నాటుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్, గోపు వెంకరమణ, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, బోట్ల రాజేష్, విజయ్, ఆముదాలపల్లి వెంకటేశ్వరరావు, మోకా వెంకటేశ్వర రావు, సెక్రెటరీ వెంకటేశ్వర రావు, అంగన్వాడీ కార్యకర్తలు,బుక్ కీపర్లు, ఆముదాలపల్లి వెంకటేశ్వర రావు పాల్గోన్నారు.

## జమ్మవరంలో పర్యావరణ దినోత్సవం



**వీరులపాడు, జూన్ 5, మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎంజిఎన్ఆర్ ఇజియస్ ఆధ్వర్యంలో, జమ్మవరం జడ్పీహెచ్ ప్రక్కన, ముత్యాలమ్మ తల్లి కుంట లో మొక్కలు నాటటం జరిగింది. అనంతరం పర్యావరణంపై సెక్రటరీ మౌనిక ప్రతిజ్ఞ చేయించినారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజు,,యంఈఓ,ఎంపీటీసీ యాదాల సుజాత,ఏపిఓ, గ్రామ సెక్రటరీ మౌనిక, ఫిల్డ్ అసిస్టెంట్ రామయ్య, టీడీపీ గ్రామ నాయకులు పాటు ఉపాధి హామీ కూలీలు అందరూ పాల్గొన్నారు...మొక్కలు నాటండి - పర్యావరణము కాపాడండి,, పచ్చని చెట్లు - ప్రగతి మెట్లు అని నాయకులు పేర్కొన్నారు.

# ఆకుపచ్చని గన్నవరం లక్ష్యం



**గన్నవరం, జూన్ 5, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గంలో పచ్చదనం పెంపొందించే దుకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో గురువారం ఉదయం మొక్కలు నాటి వనమ హోత్సవ కార్యక్రమాన్ని యార్లగడ్డ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై గన్నవరం నియోజవర్గం లోని గ్రామాలతోపాటు, నియోజకవర్గం ప్రారం భ గ్రామమైన రామవరప్పాడు నుంచి చివరి గ్రామమైన బొమ్మలూరు వరకు పచ్చదనాన్ని పెంపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇప్పటికే బాపులపాడు లో మొక్కలు నాటామని, గన్నవరంలోనూ మొక్కలు నాటుతున్నామని, మరో 10 రోజుల్లో రామవరప్పాడు లోనూ మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని వివరించారు. గతంలో గన్నవరం విమానాశ్రయం నుంచి రామవరప్పాడు వరకు 45వేల చదరపు మీటర్లు ఉన్న పచ్చదనాన్ని మరో 45వేల చదరపు అడుగులకు పెంచుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో 427 పరిశ్రమలకు భూములు కేటాయించామని భూమి కేటాయించిన తర్వాత 18 నెలల్లో పరిశ్రమ ప్రారంభించకపోతే భూ కేటాయింపులను రద్దు చేస్తామని హెచ్చరించారు. మల్లవల్లి లో ప్రస్తుతం ఉన్న పారిశ్రామికవాడకు అదనంగా మరో 450 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించనున్నట్లు యార్లగడ్డ తెలిపారు. వీరపనేని గూడెంలో పరిశ్రమల ఏర్పాటుకు 50 ఎకరాల భూమి అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆసక్తి గల పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గన్నవరంలో అక్రమ కేసులు పెడుతున్నారన్న వైసీపీ నాయకుల ఆరోపణలను యార్లగడ్డ

## అక్రమ కేసులు అనేవాళ్ళు అప్పట్లో ఏపార్టీలో ఉన్నారు

### ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

వద్ద మీడియా ప్రస్తావించగా ప్రస్తుతం వైసిపి నాయకులు చెబుతున్న కేసులన్నీ వైసీపీ ప్రభుత్వంలో పెట్టినవేనని గుర్తు చేశారు. టిడిపి కార్యాలయం దాడి, నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ ఈ రెండు కేసులు వైసీపీ ప్రభుత్వంలోనే నమోదు చేసారని చెప్పారు. మినప చేను తొక్కించారంటు జగన్మోహన్ రెడ్డి పై కేసులు పెట్టింది ఎవరని ప్రశ్నించారు. అక్రమ కేసులు అంటున్న వారంతా అప్పట్లో ఏ పార్టీలో ఉన్నారని సూటిగా ప్రశ్నించారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అక్రమ కేసు కూడా పెట్టలేదని తన స్థాయికి తగ్గ వాళ్ళు వస్తే దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమని యార్లగడ్డ సవాల్ చేశారు. గత ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసిపి పాలకులు సాగునీటి రంగాన్ని గాలికి వదిలేయడంతో బుడమేరుతోపాటు, పంట కాలవలకు గండ్లు పడి సాగునీటి ఇబ్బందులు తప్పటం లేదన్నారు.

పంట కాలువలకు గత ఐదేళ్లగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో కాలువలు గండ్లు పడి సాగునీటి ప్రవాహానికి ఇబ్బందిగా ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన కాలువల మరమ్మతులు పూర్తి చేసిన అనంతరం సాగునీటి విడుదల చేయనున్నట్లు యార్లగడ్డ వివరించారు. రోగుల సౌకర్యార్ధం కానూరు శేష మాధవి ఏర్పాటు చేసిన అంబులెన్స్ ను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, బిజెపి నాయకులు చిగురుపాటి కుమారస్వామి, నాదెండ్ల మోహన్, టిడిపి నాయకులు దొంతు చిన్న, ఆళ్ల గోపాలకృష్ణ, మద్దినేని వెంకటేశ్వ రరావు, కొమ్మరాజు సుధీర్, మేడేపల్లి రమ, మొవ్వ వెంకటేశ్వరావు, కొమ్మా రెడ్డి రాజేష్, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి, గొడ్డళ్ళ చిన్న రామారావు, మూల్పూరి సాయి కళ్యాణి, పడమట రంగారావు, పాలడుగు మల్లికార్జునరావు, యనమదల సతీష్ తదితర టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా అవనిగడ్డలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ చైర్మన్ గుడివాడ శేషుబాబు పిలుపు నిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వ హించి మొక్కలు నాటారు. రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు మండల రెవెన్యూ అధికారి కె.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ వంగర శేషగిరిరావు, వైస్ చైర్మన్ గరికిపాటి హరిప్రసాద్, అల్లంశెట్టి వెంకటే శ్వరరావు, కోడూరు శ్రీనివాసరావు, జీవితకాల సభ్యులు డాక్టర్ చేబ్రోలు హరిబాబు, తుంగల వెంకటగిరి, డి కృష్ణారావు, ఆది రామ్మోహన్రావు, శారద స్కూల్ ఎస్ ఎస్ ఆర్ కే పసాద్, రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ ఉగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు,యూత్ రెడ్ క్రాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పులిగడ్డలో అమ్మ పేరుతో మొక్క కార్యక్రమం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయ తీలో ప్రపంచ పర్యావరణ దినోత్స వం సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ మండలి విజయలక్ష్మి, ఇంజనీర్ అసిస్టెంట్ భార్గవ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యాల యంలో యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వసతి గృహాల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పేద విద్యార్థుల వసతి గృహాల అభివృద్ధిపై ఎమ్మె ల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. గురువారం అవనిగడ్డలోని సాంఘిక సంక్షే మ శాఖ వసతి గృహం–1లో రూ.పదకొండు లక్షలతో చేపట్టిన పనులను వెంకట్రామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజ కవర్గంలో పద్దెనిమిది హాస్టళ్లకు పూర్తి స్థాయి మరమ్మత్తుల పనులు ముగింపు దశకు వచ్చాయన్నారు. వసతి గృహాల భవనాలకు పెయింటింగ్, మరుగు దొడ్లకు నీటి వసతి పునరుద్ధరణ, వంట గదికి టైల్స్ ఏర్పాటు పనులతో పాటు అవసరమైన హాస్టళ్లలో గదుల నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ మరియాదేవి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ మహమ్మద్ పర్వీన్ సుల్తానా, వార్డెన్ ఆర్.ప్రసాదరావు, కూటమి నాయకులు బండే రాఘవ, కర్రా సుధాకర్, షేక్ బాబావలీ పాల్గొన్నారు.

## వెల్లంకిలో ఘనంగా వేంకటేశ్వరస్వామి గుడి ప్రతిష్ట మహోత్సవం



**వీరులపాడు, జూన్ 5,మేజర్ న్యూస్ :** వెల్లంకిలో గురువారం వెంకటేశ్వ రస్వామి, లక్ష్మి దేవీ, గోదా దేవీ, ఆం జనేయ స్వామి,, నబి శిలా ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. నెమలాపురి ప్రసాద్ రావు కుటంబస భ్యులు కొన్ని సంవత్సరాల క్రితంనుం డి గుడి ని కట్టి గురువారం వెల్లంకి గ్రామ ప్రజల సహకారం తో ప్రతిష్ట కార్యక్రమం జరిపినారు. తదుపరి అన్నదాన కార్యాక్రమము కూడా జరిపినారు. ప్రసాద్ రావు కుటుంబసభ్యులు మాట్లాడుతు ఇది మా కుటుంబ సభ్యులు చిర కాల కోరిక ఈరోజు నెరవేరింది అని నెమలాపురి బాబి పేర్కొన్నారు. గుడికి మొత్తం కోటి రూపాయలు స్వంత నిధులు వెచ్చించి కట్టడం జరిగింది కొన్ని అనివార్య కర్ణాలు చేత గుడి ప్రతిష్ట కార్యక్రమం వాయిదా పడుతు ఈరోజు ప్రతిష్ట కార్యాక్రమం జరగటం చాలా సంతోషంగా ఉంది అని గ్రామ ప్రజలు చెప్పటం జరిగింది.

## ప్లాస్టిక్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమం



**కంచికచర్ల జూన్ 5 మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ నియంత్రణపై గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండలం ఆఫీసు కార్యాలయ ప్రాంగణం లోని దుకాణాలలో అవగాహన, స్టిక్కర్స్ అంటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీ కుమారి,ఇంచార్జి పిఓపిఆర్డి నాని బాబు,పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ..



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో గురువారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ కుమారి,ఎంఈఓ బాలాజీ నాయక్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించండి



**మొవ్వ ( జూన్ 5) మేజర్ న్యూస్ :** పచ్చని చెట్లను పెంచి పర్యావరణాన్ని పరి రక్షించాలని ఉయ్యూ రు ఆర్డిఓ బిఎస్ హెలా షారూన్ ప్రజ లకు పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్స వం పురస్కరించుకొని మండల పరిధిలోని కూచిపూడి సచివాలయ ఆవరణ లో ఆర్డీవో షారూన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పచ్చని చెట్లను పెంచడం ద్వారా ప్రాణవాయువును అందిస్తాయని తద్వారా ప్రజలందరూ ఎంతో ఆయురారోగ్యాలతో జీవించవచ్చని ఆర్డిఓ షారూన్ సూచించారు. ఈ కార్యక్రమంలో కె విజయలక్ష్మి తహసిల్దార్ కే మస్తాన్,ఎంపీడీవో జే విమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ దాసి శంకరరావు, వీఆర్వో ఖాసీం, పంచాయతీ కార్యదర్శి పుప్పునాదం పలువురు గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ హరిచంద్ర కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**పెదపారుపూడి జూన్ 5 మేజర్ న్యూస్:** స్వచ్ఛ హరితాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉందని, ప్రజల భాగస్వామ్యతోనే అది సాధ్యమని పెదపారుపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గోగం సురేష్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలం లోని వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం ద్వారా వన మహోత్సవం కార్యక్రమం ను ఆయన ప్రారంభించారు. కార్యక్ర మంలో పాల్గొన్న డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్(వంశీ ), మండల ముఖ్య నాయకులు చలసాని రమేష్ చౌదరి(చంటి), గ్రామ సర్పంచ్ ఆశాలత, మాజీ సర్పంచ్ గొరిపర్తి రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి కిషోర్, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సాగర రాణి తదితరులు మొక్కలు నాటారు. అనం తరం హాజరైన వారంతా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మండల పరిషత్ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శివ నాగమణి, మండల సాంకేతిక సహాయకులు రంగారావు, క్షేత్ర సహాయకులు లోకేష్, గ్రామ ముఖ్య నాయకులు కూచిపూడి సుబ్బయ్య, సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ పనివార్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వస్త్ర వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యేలు



**పామర్రు జూన్ 5 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెరిశేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన చెరుకూరి వెంకట మురళీధర్ మనుమరాలి నూతన వస్త్ర బహూకరణ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఇరువురు చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిపాటి లక్ష్మీదాసు, లింగమనేని బాబురావు, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ నాస్‌డాక్‌లో ప్రవేశం




**గుంటూరు, జూన్ 5, మేజర్ న్యూస్ :** భారతదేశ వైద్య సాంకేతికతను ప్రపంచ పటంలో నూతన శిఖరానికి చేరుస్తూ దేశీయంగా అభివృద్ధి చేసిన ఎస్–ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ రూపొందించిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ న్యూయార్క్ నగరంలోని నాస్‌డాక్‌లో ఓపెనింగ్ బెల్ మోగించింది. ఈ కంపెనీ షేర్లు నాస్‌డాక్‌లో 'ఎస్ఎస్ఐఐ' గుర్తుతో నమోదు అయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఇది భారతదేశానికి ఒక గర్వకారణం అన్నారు. అత్యాధునిక వైద్య సాంకేతికతల అభివృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. భారత మూలాలకు ఆరోగ్య పరిరక్షణ పరిష్కారాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని దీనితో స్పష్టమవుతుందని చెప్పారు. మా క్లినికల్‌గా నిర్ధారిత, పేటెంట్ పొందిన ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ద్వారా గణనీయమైన పురోగతిని సాధించామని తెలిపారు. ఈ సిస్టమ్‌ను భారతదేశంలోని 75 ప్రాంతాల్లో ఉన్న 80 ఆసుపత్రుల్లో ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల కాలంలో నేపాల్, ఈక్వెడార్, గ్వాటెమాలా, ఫిలిప్పైన్స్, ఇండోనేషియా, శ్రీలంక, కొలంబియా, ఉక్రెయిన్ దేశాలకు విస్తరించామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ రోబోటిక్ సిస్టమ్ ద్వారా 100కు పైగా రకాల శస్త్రచికిత్సల్లో 4,000 పైగా రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయన్నారు. అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక శస్త్రచికిత్సలను మరింత విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. యూరప్, యునైటెడ్ స్టేట్స్‌లలో విస్తరణ లక్ష్యాలతో ప్రపంచ వైద్య రోబోటిక్స్ రంగంలో అగ్రగామిగా ఎదుగుతుందన్నారు. ఇది భారతదేశంలో రూపుదిద్దుకున్న అత్యాధునిక, తక్కువ ఖర్చుతో కూడిన ప్రపంచ స్థాయి సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ ఎస్ఎస్ఐ మంత్ర అభివృద్ధిలో మా బృందం చూపిన అంకితభావానికి ప్రతీక అన్నారు.

ఇప్పటివరకు జరిగిన రోబోటిక్ ఆపరేషన్లలో గాయాలు గానీ మరణాలు గానీ నమోదు కాలేదన్నా రు. ఇది మా సిస్టమ్ కచ్చితత్వం, భద్రతకు నిదర్శనమన్నారు. భారతదేశంతో పాటు ఆరు ఇతర దేశాల్లో ఈ సిస్టమ్‌కు మంచి స్పందన లభిస్తుందన్నారు. యూరోపియన్ యూనియన్, యునైటెడ్ స్టేట్స్ వంటి అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అత్యాధునిక రోబోటిక్ శస్త్రచికిత్సను ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోగులకు అందుబాటులోకి తీసుకురావడం మా లక్ష్యమన్నారు. 2024 డిసెంబర్ 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ అద్భుతమైన ఆర్థిక పురోగతి సాధించిందన్నారు. కంపెనీ ఆదాయం 20.6 మిలియన్ డాలర్లకు చేరిందన్నారు. ఇది గత సంవత్సరం 5.9 మిలియన్ డాలర్ల ఆదాయంతో పోలిస్తే 3.5 రెట్లు అధికం అధికమన్నారు. అదే విధంగా స్థూల లాభాల మార్జిన్ కూడా గణనీయంగా పెరిగిందన్నారు. 2023లో 12.3 శాతం నుంచి 2024లో 40.9 శాతానికి చేరుకుందన్నారు.

# ప్రకృతి పరిరక్షణ మనందరి సమిష్టి బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

మొక్కలను నాటారు. అనంతరం మానవహారం నిర్మించి ఆకు పచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడుతామని మంత్రి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అక్కడ నుండి మంగినపూడి బీచ్ ప్రవేశ ద్వారం వరకు నడుస్తూ మొక్కలను నాటుదాం. ప్రకృతిని కాపాడుదాం. అంటూ నినాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. మంత్రి మీడియాతో మాట్లాడు తూ జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు హరితాంధ్రప్రదేశ్ లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. విపత్కర పరిస్థితులను తప్పించడానికి, ప్రకృ తిని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అదేవిధంగా తీర ప్రాంతంలో ఉన్న మడ అడవులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సముద్రపు ఉప్పెనల నుండి అవి కాపాడతాయన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ ప్రకృతిని సమతుల్యం చేయడంలో ముఖ్య పాత్ర పోషించే చెట్లను విరివిగా పెంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. జిల్లా తరపు న ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ శాఖ వసతి గృహాలతో పాటు ఖాళీ ప్రదేశాలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ మా ట్లాడుతూ మొక్కలను నాటి సంరక్షించటం మనందరి కర్తవ్యం అన్నారు. స్వ చ్ఛమైన పర్యావరణాన్ని భావితరాలకు అందించేందుకు సమిష్టిగా కృషి చేద్దా మని పిలుపునిచ్చారు.ఏఎస్పీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, అటవీ శాఖ అధికారిణి సునీత, బందరు డీఎస్పీ చప్పిడి రాజా, కూటమి నాయకులు బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తహసిల్దార్ హరనాథ్, బ్రహ్మ కుమారీలు పాల్గొన్నారు.

# మనకు ఆక్సిజన్ అందించే చెట్లను సంరక్షించుకోవాలి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మనకు ఆక్సిజన్ అందించే చెట్లను మనం కాపాడుకోవాలి అని అన్నారు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో లయోలా కాలేజ్ రోడ్డు లో జరిగిన ప్రపంచ పర్యదిన పర్యావరణ దినోత్సవ వేడుకల్లో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా ఈ సంవత్సరం ప్రధాన అంశం "ప్లాస్టిక్ పెను భూతాన్ని తరిమేద్దాం". నగరాన్ని కాలుష్య నగరంగా ఉంచాలంటే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ప్లాస్టిక్‌ను డ్రైనేజీలో పారవేయకూడదని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మనకు ఆక్సిజన్ అందించే మొక్కలను మనం సంరక్షించుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణహితమైన వస్తువులైన గుడ్డ సంచులు, కర్ర బ్యాగులు, జ్యూట్ బ్యాగులు లాంటివి వాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను సైడ్ డ్రైనేజీల్లో పారెస్తే అవి నగరంలో ఉన్న కాలువలను కలుషితం చేస్తున్నాయి కాబట్టి ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీలో పారి వేయకూడదని ప్లాస్టిక్ని పూర్తిగా నిషేధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటివరకు 27 కిలోమీటర్ల వరకు ఎవెన్యూ ప్లాంటేషన్ ఉందని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వీటిని పెంచి నగరంలో 10,160 మొక్కలను నాటి ఎవెన్యూ ప్లాంటేషన్ను 55 కిలోమీటర్ల వరకు పొడిగించబోతున్నామని తెలిపారు. మొక్కలను కేవలం నాటడమే కాకుండా వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ప్రపంచ పర్యావరణాన్ని దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి బాధ్యతగా మొక్కలను నాటడమే కాకుండా ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించుకొని, నీరు పోసి, వాటి నుంచి వచ్చే ఆక్సిజన్ మనకు ఎంతగానో మేలు చేస్తుందని మనం విడిచే వాయువు కార్బన్డయాక్సైడ్ అవి పీల్చి కాలుష్యాన్ని తగ్గిస్తుందని తెలిపారు. నగర పరిధిలో ప్రతి నియోజకవర్గంలో ప్లాస్టిక్




నిషేధంపై అవగాహన కల్పించడమే కాకుండా "ప్యాబ్రిక్ ఇన్‌– ప్లాస్టిక్ అవుట్" స్టాల్స్ని ఏర్పాటు చేశారని, శ్రీ కనకదుర్గమ్మ గుడి, పూల మార్కెట్, కాళేశ్వర రావు మార్కెట్, వివిఎంసి ప్రధాన కార్యాలయం, కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్, సాంబమూర్తి రోడ్ రైతు బజార్, పటమట రైతుబజార్ వద్ద ఈ స్టాల్స్ని ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి ప్లాస్టిక్ ని సేకరించి వారికి పర్యావరణహితమైన సంచులను పంచుతున్నామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో హెచ్ బి కాలనీ కరెంట్ ఆఫీస్, సెంట్రల్ నియోజకవర్గం పాయకాపురం చెరువు వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని వెంకటప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీడి) పి.వెంకట్ నారాయణ, జోనల్ కమిషనర్ కే షమీ, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ సామ్రాజ్యం, మెప్మా ఎ.ఎం.డి కే. ఎస్. వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## మొక్కలు నాటుదాం - జీవన ప్రమాణాలు పెంచుదాం..

**కృత్తివెన్ను జూన్ 5 మేజర్ న్యూస్ :** మొక్కలు నాటి ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని పల్లిపాలెం సర్పంచ్ కొల్లాటి రాజు పేర్కొన్నారు. మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆయా పంచాయతీల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మొక్కలు నాటి వాటి పెరుగుదలకు కృషి చేయడం వల్ల పర్యావరణంలో సమతుల్యత ఏర్పడి ప్రజలకు మేలు జరిగే విధంగా వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొల్లాటి కృష్ణ, ఫిషరీస్ ప్రెసిడెంట్ మోకా వెంకటేశ్వరరావు, నాయకులు తమ్ము వెంకట సుబ్బారావు, రేవు యేసు బాబు, అద్దంకి దానయ్య, సెక్రెటరీ జెల్ల యుగంధర్, కొల్లాటి శేషాద్రి, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల శెట్టి అశ్విని తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య ఆధ్వర్యంలో భానోదయ స్కూల్ ఆవరణంలో మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన



**పెదపారుపూడి జూన్ 5 మేజర్ న్యూస్:** వేసవి శిక్షణా తరగతుల లో భాగంగా పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో "పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు శ యందియన్ లక్ష్మి మాట్లాడుతూ "మనిషి మనుగడ అంతా పర్యావరణం మీదనే ఆధారపడి ఉందని, అటువంటి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత చిన్ననాటి నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఆవరణలో విద్యార్థులతో మొక్కలను నాటించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత అనే అంశంపై "ఆర్ట్ అండ్ క్రాఫ్ట్" పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో శ్రీపృథ్వీశ్వరస్వామి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** మహిమాన్విత శైవక్షేత్రం నడకుదురు శ్రీపృధ్వీశ్వరస్వామి ఆలయ రాజగోపుర తృతీయ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. గురువారం ఉదయం గణపతిపూజ, గవ్యాంతర ప్రధాన కుంభ ఆవాహన, మహన్యాసం, 108 కలశాలతో అభిషేకం, శ్రీరుద్రసహిత పరివార దేవతల మంత్ర హవనములు, ఏకాదశ రుద్రాభిషేకం, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి. ఆలయ సమగ్ర అభివృద్ధి దాత మండవ రవీంద్ర– రమణకుమారి దంపతులు, వారి కుమార్తె.. అల్లుడు డాక్టర్ యార్లగడ్డ మధుకిరణ్ – డాక్టర్ సింధూర దంపతులు పూజా కార్యక్రమాలు చేశారు. ద్విసహస్రావధాని పద్మశ్రీ డా.మాడుగుల నాగఫణిశర్మ ముఖ్య అతిధిగా పాల్గొని మహాపూర్ణాహుతిలో పాల్గొని హోమం లో ద్రవ్యములు సమర్పించారు. అర్చకులు కంఠంరాజు సాయిబాబుశర్మ (గణపతి దీక్షితులు) ఆధ్వర్యంలో వేదపండితులు, పురోహితులు, అర్చకులు పూజా కార్యక్రమాలు జరిపారు. ప్రముఖులు అనంత్, నాదెళ్ల ప్రభాకరరావు, మల్లుపెద్ది త్రివిక్రమరావు, నాదెళ్ల వెంకట నరసయ్య, యార్లగడ్డ శ్రీనివాసరావు, డాక్టర్ పి. మనోజ్, నాదెళ్ల శివరామకృష్ణ, గొరిపర్తి రమేష్, ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# ఉమ్మడి కృష్ణాజిల్లాలకు సూర్యచంద్రులాంటి నాయకులు నెట్టెం, కొనకళ్ల





**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లాలో అత్యంత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 సీట్లు క్లైవసం చేసుకుందంటే నెట్టెం, కొనకళ్ల సారధులుగా వుండటం వల్లే సాధ్యపడింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలకు నెట్టెం రఘురామ్, కొనకళ్ల నారాయణ సూర్యచంద్రులాంటి నాయకులని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం గురువారం తుమ్మలపల్లి కళాక్షేత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్, కొలికపూడి శ్రీనివాసరావుల తో కలిసి పాల్గొన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ సభాధ్యక్షత వహించిన ఈ సభలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నెట్టెం రఘురామ్ కి కె.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ పదవి అలంకారం మాత్రమే.ఆయన గతంలోనే ఉన్నత పదవులు అలంకరించారు. తన అనుభవంతో కె.డి.సి.సి బ్యాంక్ మరింత వృద్ధిలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. తన రాజకీయ జీవితంలో మచ్చ లేని నాయకుడిగా పేరు తెచ్చుకున్న నెట్టెం రఘురామ్ బ్యాంక్ చైర్మన్ గా ప్రజలందరికీ జీవనోపాధి కల్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. పార్టీలో కానీ, నాయకుల మధ్య ఏ సమస్య వచ్చినా నవ్వుతు వాటిని పరిష్కరించగల సామర్థ్యం వున్న నాయకుడు నెట్టెం అంటూ కొనియాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు తనకి నెట్టెం రఘురామ్ బాటలో నడవాలని సూచించారు. ఆనాటి నుంచి నేటి వరకు నెట్టెం బాటలో నడుస్తున్నాని, ఏ విషయమైన నెట్టెంతో చెప్పే చేస్తానన్నారు. పదువుల కోసం కాకుండా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి విజయం అందించిన నాయకుల్లో నెట్టెం రఘురామ్, కొనకళ్ల నారాయణ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ముందు వరుసలో వుంటారని...వీరిని టిడిపి శ్రేణులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పదవులు లభిస్తాయన్నారు. పదవులు రాలేదని నిరాశ పడొద్దని హితవు పలికారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 17వ డివిజన్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం







**కృష్ణలంక మేజర్ న్యూస్ :** విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 10 గంటలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని 17వ డివిజన్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమంలో రాణి గారి తోట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. 17వ డివిజన్ తెలుగుదేశం పార్టీ పోలింగ్ బూతుల యూనిట్ కన్వీనర్ ముని పోలిపల్లి మొక్కను నాటి నీళ్లు పోశారు మాట్లాడుతూ ప్రకృతి తల్లిని కౌగిలించుకొందాం, ఆకుపచ్చని అందం ఆనందంగా చూద్దాం. చెట్లు, పువ్వులు, జంతువులు, పక్షులు, ప్రకృతిని రక్షించే బాధ్యత మనది. కాలుష్యం లేని గాలి, నీరు, నేల, అందరూ కలిసి చేయూ తను అందిద్దాం. ప్రకృతిని కాపాడి, భవిష్యత్తును కాపాడుదాం, ప్రకృతి అనేది మన జీవితాధారం - ఇప్పుడు రక్షిద్దాం, రేపటి సమాజం రక్షింపబడుతుంది ఇక్కడి నుంచే మార్పు ప్రారంభిద్దాం... మన భూమిని మనమే కాపాడుదాం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ముని కృష్ణ, 17వ డివిజన్ మైనార్టీ సెల్ నాయకులు ఎస్.కె మదర్, 17వ డివిజన్ టిడిపి ప్రధాన కార్యదర్శి మొకర అదిబాబు, డివిజన్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వేల్పుల గురవయ్య, 17వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు మల్లెల కుమారి, విజయవాడ తూర్పు నియోజకవర్గం టిఎన్టియుసి అధ్యక్షులు రాయవరపు అశోక్, నియోజకవర్గం టిఎన్టియుసి కార్యాలయ కార్యదర్శి గుడిమెట్ల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే వన మహోత్సవ కార్యక్రమానికి గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ అన్నారు. స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నఆయన వెటర్నరీ కాలనీలోని స్థానికులు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రపంచ పర్యవరణాని దినోత్సవానికి సంబంధించి ప్రభుత్వం తయారు చేసిన ప్రతిజ్ఞని స్థానికులు, ఉద్యోగులతో చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ తో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ చిప్కో మూమెంట్ తీసుకువచ్చిన సుందర్లాల్ బహుగుణ స్ఫూర్తితో వనమహోత్సవం నిర్వహిస్తున్నామని అలాగే మన మధ్య లేకపోయినా పర్యావరణ పరిరక్షణ కోసం కోట్లాది మొక్కలు నాటిన వనజీవి రామయ్యని స్మరించుకుంటూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో కేవలం ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా రాష్ట్ర ప్రజలు కూడా పెద్ద ఎత్తున బాగస్వాములు అవుతున్నారని పట్టాభి రామ్ తెలిపారు. ముప్పయి సంవత్సరాల క్రితమే సీఎం చంద్రబాబు క్లీన్ అండ్ గ్రీన్ అనే ప్రోగ్రాం ద్వారా స్వచ్ఛతతో పాటు పర్యావరణానికి కూడా మేలు చేసే విధంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్నిప్రజలతో కలిసి ఒక ఉద్యమంలా చేపట్టారని అదే విధానాన్ని కొనసాగిస్తూ "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" అనే కార్యక్రమం ద్వారా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్లో 50 శాతం ఫారెస్ట్ కవర్ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పట్టాభి రామ్ స్పష్టం చేసారు. అనంతరం వెటర్నరీ కాలనిలో ఉన్నటువంటి మునిసిపల్ పార్క్‌ని పట్టాభి రామ్ స్థానికులతో కలిసి సందర్శించి పార్క్ కి కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్‌తో పాటు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ జాయింట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు అర్జున్ రావు, ఊర్మిళతో పాటు ఉద్యోగులు, వెటర్నరీ కాలనీ ప్రెసిడెంట్ నల్లూరి సుబ్బారావు, స్థానికులు పాల్గొన్నారు.



## ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటికి బుద్ధప్రసాద్ సత్కారం




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విలేఖరులు వృత్తి నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ కోరారు. గురువారం విజయవాడలో ప్రెస్ అకాడమి నూతన చైర్మన్‌గా ఆలపాటి సురేష్ కుమార్ పదవీ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న మండలి మాట్లాడుతూ గ్రామీణ విలేకరులకు శిక్షణ తరగతులు నిర్వహించడం ద్వారా వారిలో వృత్తినైపుణ్యాన్ని పెంపొందించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ సురేష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

## నగర పాలక వార్డ్, సర్కిల్ స్థాయిలలో యోగాంధ్ర పోటీలు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా వార్డ్, సర్కిల్ స్థాయి యోగా పోటీలు విజయవాడ నగరపాలక సంస్థ స్థాయిలో జరుగుతున్నాయి. వార్డ్ స్థాయి విజేతలు సర్కిల్ స్థాయికి, సర్కిల్ స్థాయి విజేతలు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి అర్హత సాధిస్తారని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే), వైజ్ఞానికి యోగా (యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జూనియర్ గ్రూప్ (10-18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని, వార్డు స్థాయి పోటీలు మే 26 నుంచి 30వ తేదీ వరకు జరిగాయని, ప్రస్తుతం సర్కిల్ స్థాయిలో యోగ పోటీలు, నిపుణులు, యోగ గురువులు న్యాయ నిర్ణేతగా, ఈ పోటీలను నగర పాలక సంస్థ నిర్వహిస్తోందని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.

## నెట్టెం రఘురామ్‌కు అభినందనలు తెలిపిన, కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణ, బండి రామకృష్ణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నెట్టెం రఘురామ్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ అభినందన సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, జనసేన పార్టీ నాయకులు కందుల ఫణి, కోన ఏడుకొండలు కూటమి ప్రభుత్వంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999